క్లుప్తంగా

కార్గో సేవలు వినియోగించుకోండి



కార్గో సేవలను ప్రారంభిస్తున్న ఏటీఎం రవీందర్

నేరేడుచర్ల: ఆర్టీసీ ద్వారా ప్రయాణికులకు అందిస్తున్న కార్గో లాజిస్టిక్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని టీఎస్ ఆర్టీసీ లాజిస్టిక్స్ ఏటీఎం రవీందర్ అన్నారు. సోమవారం నేరేడుచర్లలోని మానస జిరాక్స్ సెంటర్లో కార్గో లాజిస్టిక్ కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ట్రాన్స్‌పోర్ట్ రంగంలో సైతం ప్రజలకు సేవలందించేందుకు ఆర్టీసీ కార్గో లాజిస్టిక్ సేవలను అందుబాటులోకి తెచ్చిందన్నారు. తక్కువ ధరలతో ఈ సేవలను అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ శ్యాం, సూర్యాపేట, కోదాడ కార్గో ఎగ్జిక్యూటివ్‌లు జానీపాషా, రాజశేఖర్, ఏజెంట్ జయకృష్ణ తదితరులున్నారు.

వజినేపల్లి సర్పంచ్ బాలభాస్కర్‌రెడ్డి మృతి



బాలభాస్కర్‌రెడ్డి (ఫైల్)

హుజూర్‌నగర్ (చింతలపాలెం): చింతలపాలెం మండలం వజినేపల్లి గ్రామ సర్పంచ్ నరాల బాలభాస్కర్‌రెడ్డి (40) అకాల మరణం చెందారు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఉన్న ఆయన హైదరాబాద్‌లోని ఓ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. ఆయనకు భార్య రమాదేవి, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆయన మృతిపట్ల పలువురు నాయకులు సంతాపం తెలిపారు.

మేళ్లచెరువులో గ్రామసభ

మేళ్లచెరువు: మేళ్లచెరువు గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు అభివృద్ధి పనులు, పంచాయితీ ఆదాయ, వ్యయాలు, పారిశుద్ధ్యంతోపాటు మైహోం సిమెంట్ పరిశ్రమ క్వార్టర్స్ నిర్మాణానికి డీటీసీపీ అనుమతి ఇవ్వడం వంటి విషయాలపై చర్చించి తీర్మానాలు చేశారు. ఈ సభలో సర్పంచ్ శంకర్‌రెడ్డి, ఈఓ నారాయణరెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్‌ఎంపీ మృతికి సంతాపం

నేరేడుచర్ల: నేరేడుచర్ల మున్సిపాలిటీలోని 14వ వార్డుకు చెందిన ఆర్‌ఎంపీ డాక్టర్ చిత్రం వెంకన్న సోమవారం గుండెపోటుతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న నేరేడుచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, పట్టణ బీఆర్‌ఎస్ కార్యదర్శి చిత్తలూరి సైదులు, స్థానిక కౌన్సిలర్ సాయి లు వెంకన్న మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. వారి వెంట బీఆర్‌ఎస్ నాయకులు ఆదిరెడ్డి, నరేష్, శ్రీకాంత్, గోపి, వెంకట్, ఆర్‌ఎంపీల సంఘం మండల అధ్యక్షుడు ఉపేందర్, వెంకన్న, చిలకబాబు, ప్రవీణ్, గురువయ్య, సైదులు తదితరులు ఉన్నారు.

సంకల్ప రథయాత్రను విజయవంతం చేయాలి

నడిగూడెం: సూర్యాపేటలో మంగళవారం నిర్వహించే ఓపీఎస్ సాధన సంకల్ప రథయాత్రను విజయవంతం చేయాలని టీఎస్ సీపీఎస్‌ఈయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు గుణగంటి నరసింహారావు కోరారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విదానాన్ని పునరుద్ధరించాలన్నారు.

మోతె పాల సంఘం చైర్మన్‌గా బొడ్డు నర్సయ్య

మోతె: మోతె పాల సంఘం చైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీకి చెందిన బొడ్డు నర్సయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం స్థానికంగా ఎన్నికల అధికారి, విశ్రాంత ఉద్యోగి మెట్టు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలో 10 మంది డైరక్టర్లు బొడ్డు నర్సయ్యకు మద్దతు తెలిపి ఏకగ్రీవంగా చైర్మన్‌గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ బొడ్డు నర్సయ్య మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన డైరక్టర్లకు ధన్యవాదాలు తెలిపారు. అందరి సహకారంతో పాల సంఘాన్ని బలోపేతం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బొక్క రామచంద్రారెడ్డి, ఎన్.పద్మ, బి.సైద, రంగయ్య, మైసయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా నిత్యకల్యాణం

మఠంపల్లి: మట్టపల్లి క్షేత్రంలో సోమవారం శ్రీలక్ష్మీనృసింహస్వామి నిత్య కల్యాణాన్ని అర్చకులు వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా నిర్వహించారు.మీ సందర్భంగా ఆయలంలో విశేష పూజలు, అభిషేకాలు, అర్చనలు జరిపారు. అనంతరం స్వామి అమ్మవార్లను నూతన పట్టువస్త్రాలతో వధూవరులుగా అలంకరించి ఎదుర్కోలు మహోత్సవం జరిపారు. ఆ తర్వాత కల్యాణం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అలాగే శివాలయంలో శ్రీపార్వతీరామలింగేశ్వరస్వామికి మహాన్యాస పూర్వక ఏకాదశ మహారుద్రాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చెన్నూరు విజయ్‌కుమార్, ఈఓ నవీన్, అర్చకులు కృష్ణమాచార్యులు, పద్మనాబాచార్యులు, బదరీనారాయణాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, ఆంజనేయాచార్యులు, బ్రహ్మాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

వర్షం లేక.. మొలకెత్తక..!

ఆందోళనలో పత్తి విత్తనాలు వేసిన రైతులు

- కొన్నిచోట్ల మొలకలొచ్చినా వాడుతున్న దుస్థితి
- ముందుకు సాగని వానాకాలం సాగు
- వరుణుడి రాకకోసం కర్షకులకు తప్పని ఎదురుచూపులు



వేణుగోపాలపురంలో పదిరోజుల క్రితం పత్తి విత్తనాలు వేసినా కనిపించని మొలకలు

కోదాడరూరల్ : వానాకాలం సీజన్ అదును దాటుతున్నా.. సరైన వానలు కురవకపోవడంతో నియోజకవర్గంలోని రైంతాంగం ఆందోళన చెందుతోంది. జూలై నెల సగం గడిచినా ఇప్పటి వరకు సాధారణ వర్షపాతమే నమోదు కావడం తప్ప పంటలు సాగు చేసేంత వర్షం రాకపోవడంతో అసలు ఈ సీజన్‌లో వర్షాలు కురస్తాయా? లేదా ..? కాలం అవుతుందా.? కాదా..? అని రైతులు మదన పడుతున్నారు. జూన్, జూలై మొదటి వారంలో వచ్చిన చిరుజల్లులకు వివిధ మండలాల్లో 90 శాతం మంది పత్తి, పెసర విత్తనాలు విత్తారు. విత్తిన విత్తనాల్లో సగానికి పైగా మొలకెత్తలేదు. మొలకెత్తిన చోట వానలు లేక అవి కూడా ఎండిపోతున్న పరిస్థితి నెలకొంది. అయితే కొందరు రైతులు రెండోసారి పత్తి విత్తనాలు విత్తుకున్నారు. ఇందుకు ఎకరాకు దాదాపుగా రూ.10 వేలకు పైగా పెట్టుబడి పెట్టామని రైతులు అంటున్నారు. రెండోసారి కూడా విత్తినవి మొలవకపోతే మళ్లీ మూడోసారి గింజలు పెట్టాల్సి ఉంటుందేమోనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నియోజకవర్గంలో సాగు అంచనా..

కోదాడ నియోజకవర్గంలో పూర్తి ఆయకట్టు మండలాలు అయిన చిలుకూరు, కోదాడ, నడిగూడెంతో పాటు అనతంగిరి, మునగాల, మోతె వరి దాదాపుగా లక్షా 20వేల ఎకరాల్లో సాగవుతుంది. అదేవిధంగా ఏటా పత్తి దాదాపుగా 18వేల ఎకరాలు , పెసర 3000 ఎకరాలు కంది 1000 ఎకరాల్లో సాగు చేస్తున్నారు. ఈ సారి కూడా ఇంచుమించు గతంలో మాదిరిగానే సాగు చేసినట్టు వ్యవసాయ శాఖ అధికారుల అంచనా. కానీ, వరుణుడు కరుణించకపోవడంతో తాము సాగు చేసిన మెట్టపంటల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారిందని రైతులు అంటున్నారు.

పడిపోతున్న భూగర్భజలాలు..

వర్షాలు కురవకపోవడంతో భూగర్భ జలాలు పూర్తిగా పడిపోతున్నాయి. కోదాడ మండలంలోని ఒక్క చెరువులో కూడా చుక్కనీరు లేని పరిస్థితి ఏర్పడింది. దీంతో చెరువుల కింద వరిసాగు చేసే రైతులు కూడా దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. అదేవిధంగా బావులు, బోర్లను నమ్ముకుని వరి సాగు చేసే రైతుల పరిస్థితి కూడా అలాగే ఉంది. గత ఏడాది ఇదే సమయానికి సాగర్ నీరు రాకపోయినా సమృద్ధిగా వానలు కురవడంతో పత్తి పంటలు కలుపులు తీసేవరకు వచ్చాయని అంటున్నారు. ప్రస్తుత సీజన్ మాత్రం అందుకు భిన్నంగా ఉందని వాపోతున్నారు.

రెండుసార్లు విత్తనాలు పెట్టాను



గతనెలలో కురిసిన వర్షాలకు ఎకరం చేనులో పత్తి గింజలు పెట్టాను. సగానికిపైగా గింజలు మొలవలేదు. దీంతో పది రోజుల కిందట పడిన వర్షాలు మళ్లీ రెండోసారి పత్తిగింజలు పెట్టాను అవికూడా ఇంకా మొలకెత్తలేదు. మొదటిసారి మొలిచిన వాటికి నీరులేక వాడిపోతున్నాయి.

– ధరావత్ బాలాజీ, రైతు, వేణుగోపాలపురం, నడిగూడెం మండలం

ఇలాగే ఉంటే వరిసాగు కష్టమే..



వర్షాలు ఇలాగే ఉంటే ఏడాది వరిసాగు చేయడం కష్టంగానే కనిపిస్తుంది. నా సొంతం, కౌలు భూమితో పాటు దాదాపుగా 12 ఎకరాలకు వరినారు పోశా. వానలు కురవకపోతే రైతులందరూ మోటార్లతో తడిపి నాటు పెట్టడం ఇబ్బందే. ఈ ఏడాది కాలం కానట్టే ఉంది.

– అన్నెం పాపడిరెడ్డి, రామలక్ష్మీపురం, కోదాడ మండలం

సమృద్ధిగా వర్షాలు కురిస్తేనే విత్తనాలు వేయాలి



సమృద్ధిగా వర్షాలు కురిస్తేనే సాగు సాధ్యం. వర్షాలతో నేల పూర్తిస్థాయిలో తడిసినప్పుడే రైతులు విత్తనాలు విత్తుకుంటే బాగుటుంది. లేనట్లయితే విత్తనాల పూర్తిస్థాయిలో మొలవక రైతులు నష్టపోవాల్సి ఉంటుంది. నీటి వసతిని చూసుకుని నాట్లు పెట్టుకోవాలి.

– పాలెం రజని, ఏఓ, కోదాడ

బీఆర్‌ఎస్ పాలనలో విప్లవాత్మక మార్పులు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు

- హుజూర్‌నగర్ ఎమ్మెల్యే సైదిరెడ్డి

హుజూర్‌నగర్ : బీఆర్‌ఎస్ పాలనలోనే గ్రామాల్లో విప్లవాత్మకమైన మార్పులు జరిగాయని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని గరిడేపల్లి మండలం అబ్బిరెడ్డిగూడెం గ్రామ అభివృద్ధి పనుల పోస్టర్‌ను సోమవారం హుజూర్‌నగర్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

హుజూర్‌నగర్‌రూరల్ : గ్రామాల అభివృద్దే బీఆర్‌ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని అంజలిపురంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధుల ద్వారా మంజూరైన రూ.10 లక్షలతో పలు సీసీ రోడ్డు పనులను ప్రారంభించి మాట్లాడారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలోనే మూరుమూల గ్రామాలు సైతం అభివృద్ధిపథంలో ముందుకెళ్తున్నాయన్నారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన గంగమ్మ జాతరలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, సర్పంచ్ కొప్పుల రామనర్సమ్మ, ఉప సర్పంచ్ విజయభాస్కర్‌రెడ్డి, వార్డుసభ్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



కాల్వపల్లిలో మృతుడి కుమార్తెను ఎత్తుకున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

గరిడేపల్లి : ఇటీవల రాయినిపాలెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో సాయి మృతి చెందిన మండలంలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన పోలగాని సాయి కుటుంబాన్ని సోమవారం హుజూర్‌నగర్ ఎమ్మెల్యే సైదిరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ ఆపద వచ్చిన ఆదుకుంటానన్నారు.

పశువైద్యశాల నిర్మాణానికి శంకుస్థాపన

మేళ్లచెరువు: మండలంలోని రేవూరు గ్రామంలో నూతనంగా చేపట్టిన పశువైద్యశాల నిర్మాణానికి సోమవారం హుజూర్‌నగర్ ఎమ్మెల్యే సైదిరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.13 లక్షల నిధులతో పశువైద్యశాల నిర్మించనున్నట్లు తెలిపారు. అనంతరం అదే గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గంగరాజు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రూ.10 వేల ఆర్థికసాయం అందించారు. ఆయన వెంట సర్పంచ్‌లు అన్నపూర్ణ, మల్లిఖార్జున్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు భసవయ్య, శ్రీను, కడియం వెంకటరెడ్డి, కొట్టె నర్సింహారావు, రసూల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన ఉద్యోగుల సమస్యలపై ఉద్యమిద్దాం



ఏఎస్‌ఐ హనుమనాయక్‌ను సన్మానిస్తున్న గిరిజన ఉద్యోగులు

కోదాడ రూరల్: గిరిజన ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఉద్యమిద్దామని గిరిజనుల ఉద్యోగ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు ధారాసింగ్, అధ్యక్షుడు సోమని నాయక్ అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బంజార ఉద్యోగుల యూనియన్ ఏర్పాటుకై నిర్వహించిన గిరిజన ఉద్యోగుల సమావేశంలో వారు మాట్లాడారు. జాతీయ స్థాయిలో గిరిజన ఉద్యోగుల సమస్యల పరిష్కానికై బంజార ఉద్యోగుల సంఘం ఏర్పాటుకు కలిసికట్టుగా కృషి చేద్దామన్నారు. సేవాలాల్ జయంతికి పబ్లిక్ హాలిడే ప్రకటించాలని, సీత్లా పండగకు అప్షనల్ హాలీడే ఇవ్వాలన్నారు. గిరిజనులు అధికంగా ఉన్న జిల్లాకు గిరిజనుల పేరు పెట్టాలన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ పోలీస్ సేవా పతకానికి ఎంపికైన స్పెషల్ బ్రాంచ్ ఏఎస్ఐ హనుమానాయక్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భావసింగ్, రవీందర్‌నాయక్, రఘునాయక్, సైదానాయక్, ఛత్రునాయక్, హాజీనాయక్, హనుమానాయక్, లచ్చిరాంనాయక్, రాజు నాయక్ ఉన్నారు.

లాటరీ పద్ధతిన ‘డబుల్’ లబ్ధిదారుల ఎంపిక



మాట్లాడుతున్న తహసీల్దార్ వజ్రాల జయశ్రీ

హుజూర్‌నగర్ రూరల్: డబుల్ బెడ్‌రూం ఇళ్ల ఎంపికను లాటరీ పద్ధతి నిర్వహించినట్లు హుజూర్‌నగర్ తహసీల్దార్ వజ్రాల జయశ్రీ తెలిపారు. సోమవారం మండలంలోని బూరుగడ్డ మాచవరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల ఎంపిక కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామంలో నిర్మించిన 30 డబుల్ బెడ్‌రూం ఇళ్లకు 352 దరఖాస్తులు రాగా వాటిపై విచారణ జరిపించి 52 మందిని అర్హులుగా గుర్తించామన్నారు. గుర్తించిన పేర్లను లాటరీ పద్ధతిన 30 మంది లబ్ధిరులుగా ఎంపిక చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, సర్పంచ్ షేక్ సలీమారంజాన్, ఉప సర్పంచ్ శీలం ఆదేమ్మ, డీటీ సుధారాణి, దేవాలయ చైర్మన్ గండు సైదులు, ఏఎంపీ మాజీ వైస్‌చైర్మన్ గువ్వల వీరయ్య, అలీపాషా, వార్డు సభ్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

అధిక ధరలను నియంత్రించాలి



గాంధీపార్కు సెంటర్‌లో ధర్నా చేస్తున్న మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి, నాయకురాళ్లు

హుజూర్‌నగర్: అధిక ధరలను నియంత్రించలేని ప్రభుత్వాలు గద్దెదిగాలని జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవర మల్లీశ్వరి అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు, కూరగాయలు అనూహ్యంగా పెరడాన్ని నిరసిస్తూ సోమవారం హుజూర్‌నగర్‌లోని గాంధీ పార్కు సెంటర్‌లో ధర్నా నిర్వహించి ధరలు తగ్గించాలని ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధరలు తగ్గించకుంటే పౌరసరఫరాల శాఖ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. పెరిగిన ధరలతో సామాన్య ప్రజలు ఏమి కొనుక్కోలేని ఏమీ తినలేని పరిస్థితి నెకొందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సమాఖ్య నాయకురాళ్లు యల్లావుల ఉమ, సోమగాని లక్ష్మమ్మ, పుల్లమ్మ, మీరాభి, ఫాతిమా, అక్కమ్మ, పర్విన్, రేష్మ, జానకమ్మ, వెంకటమ్మ, జాన్పి, వీరమ్మ, పుల్లమ్మ పాల్గొన్నారు.

టీడీపీకి పూర్వ వైభవం తీసుకురావాలి



నడిగూడెంలో మాట్లాడుతున్న కసిరెడ్డి శేఖర్‌రెడ్డి

నడిగూడెం: టీడీపీకి పూర్వ వైభవం తీసుకురావాలని ఆ పార్టీ నల్లగొండ పార్లమెంటరీ అధ్యక్షుడు కసిరెడ్డి శేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జి ఓరుగంటి ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం ఆ పార్టీ మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా దొంతగాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా పల్లపు నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ముత్తినేని సైదేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి భయ్యా నారాయణ, కొల్లు నర్సయ్య, సాతులూరి గుర్వయ్య, నాదెండ్ల గోపాలరావు, అమరవరపు శ్రీమన్నారాయణ, గుండు నాగేశ్వరరావు, గణేష్, థామస్, రఫీ, నర్సయ్య, సీతయ్య, వీరన్న, పిచ్చయ్య పాల్గొన్నారు.

పార్టీ కోసం పనిచేసిన వారిని విస్మరిస్తున్నారు

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : కష్టకాలంలో టీడీపీని ఆదుకున్న వారిని విస్మరిస్తున్నారని ఆ పార్టీ నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ బీసీసెల్ అధ్యక్షుడు బెల్లంకొండ రామజోగి అన్నారు. సోమవారం చింతలపాలెంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. మండవ వెంకటేశ్వర్లు మండలంలో అనామకులుగా ఉన్న వారికి పదవులు ఇస్తున్నారన్నారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు తిరుమలగిరి గోవింద్, ప్రధాన కార్యదర్శి లాలు, నాయకులు జాన్ పాషా, సోమయ్య, తిరుమలి, మదార్, బాబు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



గుడిబండలో పథకాలను ప్రజలకు వివరిస్తున్న కోటేశ్వరరావు, బీఆర్‌ఎస్ నాయకులు

కోదాదరూరల్ : ప్రభుత్వ ప్రవేశపెట్టిన అనేక రకాల పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గ్రామ సమన్వయకర్త, కూచిపూడి ఎంపీటీసీ శంకరశెట్టి కోటేశ్వరరావు అన్నారు. సోమవారం మండలంలోని గుడిబండలో నిర్వహించిన బీఆర్‌ఎస్ వార్డు ఇన్‌చార్జ్‌ల సమావేశంలో మాట్లాడారు. అనంతరం గ్రామంలో తిరిగి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సలీం, మహిళా అధ్యక్షురాలు గీత, కోటిరెడ్డి, అనంతరాంరెడ్డి, భిక్షం, శేషు, సత్యనారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

భిక్షాటనలు.. రాస్తారోకోలు

- 12వ రోజుకు చేరిన గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె
- ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్



గరిడేపల్లి : కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలుపుతున్న కేవీపీఎస్ నాయకులు

గరిడేపల్లి: తమకు ఉద్యోగ భద్రత కల్పించి, కనీస వేతనం అందించాలని డిమాండ్ చేస్తూ కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె సోమవారం 12వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా గరిడేపల్లిలో చేపట్టిన సమ్మెకు కేవీపీఎస్ నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అనంతరం ప్రభుత్వ వైఖరికి నిరసనగా మోకాళ్లపై కూర్చొని నిరసన తెలిపారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మర్రి నాగేశ్వర్‌రావు, కోట గోపి, సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, కేవీపీఎస్ జిల్లా నాయకులు తదితరులున్నారు.

మఠంపల్లి: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ప్రజానాట్య మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి బాదె నరసయ్య కోరారు. కార్మికుల సమ్మెలో భాగంగా సోమవారం మఠంపల్లిలో ర్యాలీ నిర్వహించి రహదారిపై రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా కార్మికులకు బాదె నరసయ్య మద్దతు తెలిపి పాట్లాడారు. కార్మికులు పడుతున్న కష్టాలను పల్లె సుద్దుల రూపంలో ఆటాపాటలతో వివరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ సయ్యద్ రస్‌మియా, యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఇంటి రవి, ఎం.మైసయ్య, పిచ్చయ్య, గురువారెడ్డి, దేవదానం, సుశీల, బాలు, బాబు, కోటయ్య, శంకర్, అజ్మీరా, ప్రేమ్‌కుమార్, క్రాంతి, మార్తమ్మ, కోటేశ్వరి, రాములమ్మ పాల్గొన్నారు.

కోదాడ రూరల్ : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం కోదాడలో గ్రామపంచాయతీ కార్మికులు ర్యాలీ నిర్వహిస్తూ భిక్షాటన చేశారు. కార్యక్రమంలో ముత్తయ్య, కొండలు, శ్రీను, కరీం, ఉషా, బాబు, సూరి, కవిత, లింగయ్య ఉన్నారు.

హుజూర్‌నగర్ రూరల్: గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని జీపీ కార్మికులు సంఘం మండల ఉపాధ్యక్షుడు కొండల్ డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని వేపలసింగారంలో ఇంటింటికీ తిరిగి భిక్షాటన చేస్తూ జీపీ కార్మికులు వినూత్న నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జీపీ కార్మికులు భూపాల్, రత్నం, అంజయ్య, ప్రసాద్, యల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

మేళ్లచెరువు: మండల కేంద్రంలో సోమవారం గ్రామ పంచాయతీ కార్మికులు రాస్తారోకో నిర్వహించారు. తమను పర్మినెంట్ చేయడంతో పాటు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా కమిటీ సభ్యుడు వట్టెపు సైదులు, వెంకటేశ్వర్లు, సైదులు, మరియమ్మ, శ్రీనివాసరావు జ్యోతిరాణి ,సైదా నాయక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నాయకుల మద్దతు

చిలుకూరు: చిలుకూరులో గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కీత వెంకటేశ్వర్లు, పింఢ్రాతి హనుమంతరావు, సర్పంచ్ కొడారు బాబు, యడవెల్లి పుల్లారావు, కొల్లు నాగయ్య, సొందుమియా, వెంకటేశ్వర్లు, ఉపేందర్, లక్ష్మీనారాయణ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో జీపీ కార్మికుల సంఘం అధ్యక్షుడు కట్టెకోల శ్రీనివాస్‌రావు, జీపీ కార్మికులు తిరగమళ్ల వెంకటేశ్వర్లు, బండి ఉపేందర్, షేక్ జాకీర్ హుస్సేన్, వడ్డాణపు తిరపయ్య, పట్టపాక నాగేశ్వరరావు, దానియా, సైదయ్య, బత్తిని నాగేంద్రబాబు, కట్టెకోల శ్రీను, కిరణ్, కృష్ణయ్య, కాశయ్య, బచ్చు రమేష్, సాకి మట్టయ్య, జానిమియా, పద్మ, మణెమ్మ, గోపయ్య, నాగరాజు, కొండలు, జావీద్ పాల్గొన్నారు.

నడిగూడెం: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ కార్మికులు కొనసాగిస్తున్న సమ్మెలో భాగంగా సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. రహదారికి ఇరువైపులా ట్రాఫిక్ స్తంభించడంతో పోలీసుల జోక్యంతో రాస్తారోకోను విరమించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు కసిరెడ్డి శేఖర్‌రెడ్డి, టీడీపీ రాష్ట్ర నాయకుడు ముత్తినేని సైదేశ్వరరావు, సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, ఎస్‌కె.సైదాహుస్సేన్, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందుఎంపీడీఓ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ వర్కర్లు చేపట్టిన సమ్మెకు బీఎస్పీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జి కొండా భీమయ్య గౌడ్, నాయకులు పాతకొట్ల శ్రీనివాస్, గంటెపంగు సైదులు తదితరులు పాల్గొన్నారు.



కోదాడలో భిక్షాటన చేస్తున్న జీపీ కార్మికులు



హుజూర్‌నగర్‌రూరల్: వేలపసింగారంలో భిక్షాటన



మఠంపల్లి : రాస్తారోకో చేస్తున్న జీపీ కార్మికులు



చిలుకూరులో జీపీ కార్మికులకు మద్దతు తెలుపుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

రెండో విడత దళితబంధు మంజూరు చేయాలి

హుజూర్‌నగర్: రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత దళితబంధు మంజూరు చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కోట గోపి అన్నారు. సోమవారం హుజూర్‌నగర్‌లో జరిగిన కేవీపీఎస్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి నియోజకవర్గానికి 1,100 మందికి దళితబంధు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం దానిని పట్టించుకోవడంలేదన్నారు. దళితబంధు పేరుతో ఎస్సీ కార్పొరేషన్ రుణాలను కూడా సక్రమంగా మంజూరు చేయడం లేదన్నారు. ప్రభుత్వం దళితబంధు పథకంలో ఇచ్చిన మార్గదర్శకాలను పక్కాగా అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు నాగేశ్వరరావు, యోనా, అబ్రహం, గోపి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కేవీపీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కోట గోపి

ప్రమాద బీమాను సద్వినియోగం చేసుకోవాలి



బీమా పాలసీ ప్రీమియం చెల్లిస్తున్న సులువ శ్రీను

హుజూర్‌నగర్ : తపాలా శాఖ వారు ప్రవేశపెట్టిన ప్రమాద బీమా పాలసీని సద్వినియోగం చేసుకోవాలని హుజూర్‌నగర్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు శివశంకర్, అనుషా అన్నారు. సోమవారం హుజూర్‌నగర్‌కు చెందిన ఓపెన్ ఐస్ సొసైటీ సభ్యులు 20 మందికి గ్రూప్ యాక్సిడెంట్ పాలసీ ప్రీమియం నగదును సొసైటీ తరఫున ప్రధాన కార్యదర్శి సులువ శ్రీను చెల్లించారు. ఒక్కొక్కరికి రూ 399 చొప్పున 20 మందికి రూ 7,980 నగదును సబ్ పోస్ట్ మాస్టర్ ఖాజామియాకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్ ద్వారా రూ 399 పాలసీ ద్వారా రూ 10 లక్షల ప్రమాద బీమా లభిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు శ్రీనివాసరెడ్డి, సంపత్, వెంకట్ రెడ్డి, శివ, శ్రీనివాస్, రవి, అంజయ్య పాల్గొన్నారు.

శివారెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

కోదాడ రూరల్: మండలంలోని రామలక్ష్మీపురం గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అన్నెం శివారెడ్డి(40) సోమవారం గుండెపోటుతో మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, వంగవేటి రామారావు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఆయన మృతిపార్టీకి తీరనిలోటని అన్నారు. నివాళులర్పించిన వారిలో ఎర్రవరం పీఏసీఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాస్‌రావు, వైస్ చైర్మన్ సుభాష్‌రెడ్డి, ఎర్రవరం మాజీ సర్పంచ్ బూర శ్రీను, అన్నెం నరసింహారెడ్డి, వెంకట్‌రెడ్డి, పులి రాజారావు ఉన్నారు.